హెచ్‌సీయూను క్లీన్ అండ్ గ్రీన్‌గా చేయడమే లక్ష్యం

వీసీ ప్రొ.బీజేరావు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌ను క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపస్‌గా మార్చడమే లక్ష్యం అని వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు స్పష్టం చేశారు. హెచ్‌సీయూ క్యాంపస్‌లోని జాకీర్ హుస్సేన్ లెక్చర్‌హాల్ కాంప్లెక్స్‌లో సఫాయి మిత్ర సురక్ష శిబిర్, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కిట్ల (షర్ట్, క్యాప్, టవల్, షూ, గ్లవ్స్, మాస్కులు)ను 200 మంది శానిటేషన్, హార్టికల్చర్ వర్కర్లకు శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయూలో 10 రోజులుగా మూడు విభాగాలు కలిసి క్లీనప్ డ్రైవ్, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. కార్మికులు చేస్తున్న కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం వీసీ క్లీన్ క్యాంపస్‌పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్‌నిగమ్, జాయింట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భీమ్‌సింగ్, పలువురు ఫ్యాకల్టీ ప్రతినిధులు, శానిటేషన్, హార్టికల్చర్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండోరోజూ.. అట్టహాసంగా స్టార్టప్ ఫెస్టివల్



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, విశాఖ ఎంపీ భరత్‌ను సన్మానించిన నిర్వాహకులు

రాయదుర్గం: ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫెస్టివల్(ఐఎస్‌ఎఫ్) 2024 అట్టహాసంగా సాగుతోంది. రెండవ రోజైన శుక్రవారం పలు అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు ఎస్కీలో జరిగాయి. ఈ కార్యక్రమాలను ఐఎస్‌ఎఫ్-2024 చైర్మన్, కన్వీనర్ డాక్టర్ జేఏ చౌదరి పర్యవేక్షించారు. ముఖ్యంగా 'ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ఇన్ ది ఏఐ ఎరా', స్టార్టప్ ఎకో సిస్టమ్ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఐఎస్‌ఎఫ్ కన్వీనర్ డాక్టర్ జేఏచౌదరి మాట్లాడుతూ ఈ స్టార్టప్‌లకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ యాక్సెస్‌తో మద్దతు ఇస్తామన్నారు.

ఎక్స్‌పోను తిలకించిన మంత్రి ఉత్తమ్, ఎంపీ భరత్ ..

స్టార్టప్‌ల ఎక్స్‌పోను మంత్రి ఉత్తమ్, విశాఖపట్నం ఎంపీ భరత్ తిలకించారు. అక్కడి స్టార్టప్‌లు, ఐఎస్‌ఎఫ్ నిర్వాహకులతో మాట్లాడి పలు అంశాలను తెలుసుకున్నారు. అనంతరం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇద్దరినీ నిర్వాహకులు సత్కరించారు.

ఐఎస్‌ఎఫ్-2024లో టాప్-10 స్టార్టప్‌ల ఎంపిక

ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫెస్టివల్‌లో భాగంగా పిచ్‌ఫెస్ట్ కోసం 53 వేలకు పైగా స్టార్టప్‌లు నమోదు చేసుకున్నాయి. అందులో ఆరునెలల పాటు అనేక రౌండ్ల వారీగా స్క్రీనింగ్ తర్వాత కేవలం 50 స్టార్టప్‌లను మాత్రమే జ్యూరీ తుది పిచ్‌కు రాగా, టాప్-50లో సమగ్ర మూల్యాంకనం తర్వాత టాప్-10 స్టార్టప్‌ల పేర్లను శుక్రవారం ప్రకటించారు.

- వాటర్‌ఫాల్ ఆటోమేషన్- అగ్రి/ఫుడ్
- ప్లానిటిక్స్-హెల్త్ టెక్
- ఇగోవైజ్ మొబిలిటీ-డీప్‌టెక్
- డాక్టర్ ఎట్‌హోమ్- హెల్త్ టెక్
- 6 డిగ్రీ- కంజ్యూమర్/ఫిన్‌టెక్
- కోడ్ బ్లూ-హెల్త్ టెక్
- టెన్- హెల్త్ టెక్
- కిక్ ఆఫీస్-ఎడ్‌టెక్/హెచ్‌ఆర్‌టెక్
- సిరిక్సో-కంజ్యూమర్,ఫిన్‌టెక్
- టీఐఈఏ కనెక్టర్స్-డీప్‌టెక్

డిసెంబర్ 1న కడల్స్ మిసెస్ మామ్ గ్రాండ్ ఫినాలే

- 8 నగరాల్లో నిర్వహణ.. సాధారణ ప్రసవాలపై అవగాహన
- కిమ్స్ కడల్స్ క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ శిల్పిరెడ్డి



కొండాపూర్ కిమ్స్ కడల్స్‌లో కడల్స్ మిసెస్ మామ్ సీజన్-8 వివరాలను వెల్లడించిన డా.శిల్పిరెడ్డి

గచ్చిబౌలి: గర్భిణులకు సాధారణ ప్రసవాల ప్రాధాన్యత అర్థమయ్యేలా చెప్పడం, సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం బాగుండేలా చూడటం కోసం కిమ్స్ కడల్స్ మిసెస్ మామ్ సీజన్-8 నిర్వహిస్తున్నట్లు కిమ్స్ కడల్స్ క్లీనికల్ డైరెక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ శిల్పిరెడ్డి తెలిపారు. శుక్రవారం కొండాపూర్ కిమ్స్ కడల్స్ హాస్పిటల్‌లో కడల్స్ మిసెస్ మామ్ సీజన్-8 వివరాలను ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన తరువాత తీసుకోవాల్సిన ఆహారం, వ్యాయామం, యోగా, పుట్టిన పిల్లల సంరక్షణపై శిక్షణ ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, పీడియాట్రిక్స్, న్యూట్రిషన్ రంగాల్లో నిపుణులైన వారు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. హైదరాబాద్, ఖమ్మం, సిద్దిపేట, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నల్గొండ తదితర నగరాలలో సెప్టెంబర్ 29 నుంచి కడల్స్ మిసెస్ మామ్ సీజన్-8 పోటీలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 1న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. ఫినాలే విజేతలకు కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఉచితంగా ప్రసవం చేయడంతో పాటు ఇతర విజేతలకు రాయితీలు ఉంటాయన్నారు.

కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



డీసీ ముకుంద్‌రెడ్డితో కార్మిక సమస్యలపై చర్చిస్తున్న రాజేశ్వర్‌రావు తదితరులు

శేరిలింగంపల్లి: జీహెచ్ఎంసీ కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీఎంఎస్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాజేశ్వరరావు తెలిపారు. కార్మికుల సమస్యలను శుక్రవారం డీసీ ముకుంద్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫారం, సబ్బులు, నూనె తదితరాలను ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎంఎస్ శేరిలింగంపల్లి జోన్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, మహిళా ఉపాధ్యక్షులు నాగమణి, ఉపాధ్యక్షులు భిక్షపతి, ప్రతినిధులు శంకర్, సుదర్శన్, కిషన్, సావిత్రి, ప్రభాకర్, పాపయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ బస్తీలలోని ప్రధానరోడ్లులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

ప్రమాదకరంగా..

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో బస్తీవాసుల బెంబేలు..
కంచె లేకపోవడంతో భయాందోళనలో బస్తీవాసులు



చందానగర్: బస్తీల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా తయారయ్యాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభా దీనికితోడు భవన నిర్మాణాలు పెరగడం.. తద్వారా విద్యుత్ వినియోగం పెరగడంతో ప్రతి వీధికి ఒకటి, రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ విభాగం అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నా రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న వైర్లను తొలగించాలి. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్, న్యూ హఫీజ్‌పేట్ పరిధిలోని ప్రేమ్‌నగర్ బస్తీలలో ప్రధానరోడ్లు, అంతర్గత రోడ్లలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. కంచెలు లేకపోవడంతో అటుగా వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు.



ప్రేమ్‌నగర్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కన వెళుతున్న స్థానికుడు

రక్షణ చర్యలు తీసుకోవాలి



మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ బస్తీలలోని అంతర్గత రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెల ఎత్తు పెంచడంతో పాటు రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలి. - ప్రేమ్‌నగర్ వాసి

సన్మానం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్ అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన పీపీ రాథోడ్‌ను ఆమె ప్రధానోపాధ్యాయులతో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలున్నాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి బీఏ, బీకామ్,బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ యోగిబాబులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఆన్‌లైన్ సర్వీస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఫీజు గడువు ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 7382929636లో సంప్రదించాలన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య

పటాన్‌చెరు టౌన్: సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో చలో కలెక్టరేట్ ప్రచారజాతను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాన్ని 26 వేల రూపాయలుగా నిర్ణయించాలన్నారు. కార్మికుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.

మంజీరా పైపులైన్ రోడ్డు పనులు చేపట్టాలి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డితో సమావేశమైన ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: మంజీరా పైపులైన్ రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ను కోరారు. శుక్రవారం ఆయన జడ్సీ ఉపేందర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తి, అభివృద్ధి పనుల్లో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంజీరా పైప్‌లైన్ రోడ్డు పనులతో పాటు శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా పాపిరెడ్డి కాలనీ నుంచి జోనల్ కార్యాలయం వరకు లింకురోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన కూడళ్ల విస్తరణ, సుందరీకరణ, గుర్రపుడెక్క తొలగింపు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా నల్లగండ్ల హుడా కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకటనారాయణరెడ్డి తెలిపారు.

- గుల్‌మొహర్‌పార్కు కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గుల్‌మొహర్ పార్కు కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.
- నేతాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు నేతాజీనగర్‌లో విద్యుత్ నిలిపివేస్తారు.
- ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ 11 కేవీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీ, సాధనా స్కూల్ బ్యాక్‌సైడ్ ఏరియాలో విద్యుత్ నిలిపి వేస్తామని ఏఈ తెలిపారు.

గచ్చిబౌలిలో..

గచ్చిబౌలి: విద్యుత్ సంబంధిత మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నానక్‌రాంగూడ, బౌల్డర్‌హిల్స్, సుమధుర అపార్ట్‌మెంట్స్, అలేఖ్య అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఏపీహెచ్‌బీ కాలనీ, రాయదుర్గం, ఖాజాగూడ, ఐటీ టవర్స్, నిహారిక అపార్ట్‌మెంట్, మధురానగర్, ఎస్కీ, బొటానికా అపార్ట్‌మెంట్స్, రాడిసన్ హోటల్, లీ మెరీడియన్ హోటల్ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

మియాపూర్ పరిధిలో..

చందానగర్: మియాపూర్ పరిధిలో.. శనివారం ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్ నంబర్ 1,2,3,4,5 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు వివరించారు.

- చందానగర్ శ్రీరామ్‌నగర్ పరిధిలో.. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2 గంటల వరకు శ్రీరామ్‌నగర్, అన్నపూర్ణా ఎన్‌క్లేవ్, స్వాగత్ హోటల్ ప్రాంతాలలో ..
- వేమన కాలనీ పరిధిలో.. ఉదయం 11 నుంచి 2 గంటల వరకు శిల్పా ఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ, అర్జున్ రెడ్డి కాలనీలో ..
- సురక్షా ఎన్‌క్లేవ్ పరిధిలో.. ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు రాజేంద్రరెడ్డినగర్ కాలనీలో..
- మియాపూర్ పరిధిలో.. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిల్పాఎన్‌క్లేవ్, వాటర్‌వర్క్స్, కల్వరి చర్చి, శ్రీలాగేట్‌లలో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు ఆల్విన్‌కాలనీ ఎక్స్‌రోడ్, జనప్రియ కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, సితారా గ్రాండ్ ప్రాంతంలో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

బర్డ్స్ ఆఫ్ బొటానికల్ గార్డెన్ బ్రోచర్ ఆవిష్కరణ



గచ్చిబౌలి: రాష్ట్రంలో ప్రకృతి పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తామని టీజీఎఫ్‌డీసీ (తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) చైర్మన్ పోదెం వీరయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బొటానికల్ గార్డెన్‌లో బర్డ్స్ ఆఫ్ బొటానికల్ గార్డెన్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఫర్ స్కూల్స్, కాలేజెస్ బ్రోచర్లను టీజీఎఫ్‌డీసీ ఎండి. వైస్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం టీజీఎఫ్‌డీసీ ఎండీ వైస్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్కూల్స్, కాలేజీల విద్యార్థులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గార్డెన్‌లో 23 రకాల ప్రదేశాలు ఎక్కడ ఉన్నాయో చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో టీజీఎఫ్‌డీసీ జీఎం స్కైలాబ్, అసిస్టెంట్ డైరెక్టర్ తనూజ, ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో సంపూర్ణ నివారణకు చిత్తశుద్ధితో కృషి

రోటరీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మారియోసీసర్ మార్టిన్స్ కామార్గో వెల్లడి



విలేకరులతో మాట్లాడుతున్న మారియోసీసర్ మార్టిన్స్

చందానగర్: ప్రపంచంలో పోలియో వ్యాధి సంపూర్ణ నివారణకు రోటరీక్లబ్ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రోటరీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మారియోసీసర్ మార్టిన్స్ కామార్గో వెల్లడించారు. హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్‌ల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. రోగ నిర్మూలనకు పూర్తిస్థాయి అవగాహన, చికిత్సలు అందించి రోగులకు స్వాంతన కలిగించామని చెప్పారు. ఇప్పటి వరకు నగరంలో లైఫ్‌లైన్స్ ఇన్ యాక్షన్-డయాలసిస్ కేర్ ద్వారా 90వేల డయాలసిస్ చికిత్సలు పూర్తి చేశామన్నారు. రెండేళ్లుగా ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి సహకారంతో 480 మందికి ఉచిత చికిత్సలు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్‌చౌదరి, గవర్నర్ ఎలెక్టెడ్ రామ్‌ప్రసాద్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన కమాండెంట్ సి.సన్నీ తదితరులు

గచ్చిబౌలి: కొండాపూర్‌లోని టీజీఎస్‌ఎస్‌పీ 8వ బెటాలియన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ బెటాలియన్ క్యాంపస్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కమాండెంట్ సి.సన్నీ నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం చేపట్టారని కొనియాడారు. అసిస్టెంట్ కమాండెంట్లు బి.సిత్రం, రెహమాన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆల్విన్‌కాలనీ: హెచ్‌ఎంటీ శాతవాహననగర్ వెల్ఫేర్ అసోసియేషన్- 2026కు నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం. బాబురావు, జనరల్ సెక్రటరీ ఎం.యాదిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సిహెచ్. వెంకట్రామిరెడ్డి, ట్రెజరర్ టి.మదన్‌మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వెంకట్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్పోర్ట్స్, కల్చర్ ఎ.రామనాథం, జోనల్ ఎగ్జిక్యూటివ్‌గా కెఎస్‌ఆర్ చౌదరి, కె. బసవలింగయ్య, బి.శంకర్‌రావు, ప్రకాష్‌లను ఎన్నుకున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



బాధిత కుటుంబ సభ్యునికి చెక్కు అందచేసిన ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చెందిన షణ్ముఖచారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి 2 లక్షల 50 వేల రూపాయలను శుక్రవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్‌రావు, కాశీనాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్లాట్‌ను ఆక్రమించలేదు'

గచ్చిబౌలి: డాక్యుమెంట్ ప్రకారమే పొజిషన్‌లో ఉన్నామని, ఏ ప్లాట్‌ను ఆక్రమించ లేదని జేవీ కాలనీకి చెందిన మహ్మద్ షబాజ్ పయామ్ సిద్ధిఖీ, హల్తాఫ్ హసన్‌లు పేర్కొన్నారు. ఇందిరానగర్‌కు చెందిన కె.సవిత ప్లాట్ నంబర్ 18లోని కొంతభాగాన్ని ఆక్రమించారని చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. సంబంధిత అధికారులు విచారణ చేస్తున్నారని, అన్ని డాక్యుమెంట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థలాన్ని కబ్జా చేయలేదని, కొనుగోలు చేసిన విస్తీర్ణంలోనే ఉన్నామని వారు పేర్కొన్నారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 50, పచ్చిమిర్చి 40, బెండ 50, కాకర 50, దొండ 40, దోస 30, ఆలు 40, చామ 50, కీర 35, బీర 50, వంకాయ 40, గోకర 50, బీన్స్ 80, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 80, క్యాబేజీ 25, క్యారెట్ 60, చిక్కుడు 80, ఉల్లి 70(కేజీ), ములక్కాయలు (1)10 , క్యాలీఫ్లవర్ (1) 40, సొరకాయ (కేజీ) 20, అల్లం 180, వెల్లుల్లి 280.

పర్యాటక, ఆతిథ్యరంగాలలో ఉపాధి అవకాశాలు మెండు

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- 'నిథమ్'లో అట్టహాసంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం



గచ్చిబౌలిలోని నిథమ్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవంలో పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులు

రాయదుర్గం: రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం నిథమ్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పర్యాటక, ఆతిథ్యరంగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అనంతరం యువ టూరిజమ్ క్లబ్స్ ద్వారా తెలంగాణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, పర్యాటకంలో యువతకు ఉపాధి కల్పనలో విశేష కృషి చేసిన మహబూబ్‌నగర్, వరంగల్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, పర్యాటకులకు ఆతిథ్యరంగంలో విశేష కృషి చేస్తున్న రెస్టారెంట్లు, హోటల్ నిర్వాహకులకు ప్రోత్సాహంగా అవార్డులను అందించి సత్కరించారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటక శాఖా ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ చేతుల మీదుగా అవార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, టూరిజమ్ డైరెక్టర్ ఇలా త్రిపాఠి, భాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, బాక్సర్ నిఖత్ జరీనా, సింగర్ సాకేత్ తదితరులు పాల్గొన్నారు.




నిథమ్ ఆంపీ థియేటర్‌లో నృత్య ప్రదర్శనలు

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిథమ్ ప్రాంగణంలోని ఆంపీ థియేటర్‌లో విద్యార్థినులు, కళాకారుల నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా శివప్రియం, కాకతీయం, కూచిపూడి,పేరిణి నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. అంతే కాకుండా దేశభక్తి తెలంగాణ ప్రగతి, పర్యాటక ప్రదేశాలను తెలియజేస్తూ ఆలపించిన ప్రత్యేక గీతాలు, నాటికలు, పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



గోపన్‌పల్లిలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గోపన్‌పల్లిలో చేపడుతున్న రూ.50 లక్షల విలువ చేసే సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించి ఆదర్శంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పదికాలాల పాటు పనులు ఉండేలా చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు ఆయన సూచించారు. శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ విశాలాక్షి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజునాయక్, శేఖర్, రంగస్వామి, మురుగ, చంద్రమౌళి, నర్సింహ, చిన్న, విక్రమ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



గచ్చిబౌలి ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలోని గచ్చిబౌలి, కొండాపూర్ హైస్కూల్స్‌ను రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశీందర్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుశీందర్‌రావు మాట్లాడుతూ టెన్త్ పరీక్షల్లో నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా కొనసాగాలని సూచించారు. 10/10 జీపీఏలు అత్యధికంగా సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని టీచర్లను ఆదేశించారు. ప్రతి పాఠాన్ని క్షుణ్ణంగా చదవాలని విద్యార్థులకు సూచించారు. పలు పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు తెలుసుకున్నారు. అనంతరం గచ్చిబౌలి ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎంఈఓ ఎస్.వెంకటయ్య పాల్గొన్నారు.